


రామం ఐ. యె. యస్ పాసయినట్టు తెలిసినరోజున సుబ్బారావు ఆనందానికి అవధులు లేవు రామాన్ని వెంటేసుకుని బస్తీ లాంటి ఆ పల్లెటూళ్ళో బలాదూర్‌గా తిరిగాడు దాంతో సంతృప్తి చెందక పట్నం తీసుకుపోయాడు. బస్‌స్టాండు దగ్గర కరణం కనబడితే రామం కలక్టరు కాబోతున్నాడని కాస్త దర్జాగనే చెప్పాడు. అప్పటికప్పుడే నక్క వినయాన్ని నటిస్తూ కరణం వంకర దండాలు ప్రారంభించాడు.

పట్నంలో కనబడ్డ ముగ్గురు మిత్రులను తోడ్చుకుని ఆ వూళ్ళోకల్లా పెద్దదైన హోటలుకు తీసుకుపోయి కనబడిన తినుబండారాలన్నీ ఖాతరులేకుండా ఆర్డరు చేసాడు సుబ్బారావు. బిల్లు చెల్లించడానికి రామం తయారైతే "యీరోజు ఒక్కపైసయినా నీవు ఖర్చుపెట్టడానికి వీల్లేదని" ఖచ్చితంగా చెప్పేసి, తానే బిల్లు చెల్లించేసాడు సుబ్బారావు.

జిల్లాకలక్టరుకుగల అధికారాలను, హోదాలను విచ్చలవిడిగా చర్చించుకుంటూ ఆ సాయంత్రం వరకు సంతోషంగా గడిపేసారా మిత్ర బృందం.

ఇంకా సరదా తీరక సుబ్బారావు అందరినీ సినిమాకు తీసుకువెళ్ళాడు. రెండవసారి చూడ్డమైనా సుబ్బారావుకు ఆనాడు అదో కొత్త సినిమాలా కనబడ సాగింది.

రామానికి మాత్రం మనసు మనస్సులో లేదు. సినిమా చూస్తున్నంతసేపు యేవో వెర్రిమొర్రి ఆలోచనలు కందిరీగల తుట్టను కదులాడించినట్టు కదులాడ సాగాయి.

తాను పుట్టి పెరిగిన వాతావరణం, చదువు సాగించిన పరిస్థితులు, ఆ యూనివర్సిటీలోనే చదువుకొని పేరు తెచ్చుకున్న పెద్ద పెద్ద వుద్యోగస్తులు, విదేశాలకు వెళ్ళివస్తున్న ప్రొఫెసరు. తాను గడపవలసిన కొత్త జీవితం వగైరా అన్నీ కలసి రామం మనస్సును చిందర వందర చేయ సాగాయి.

సినిమా పూర్తయిన తరువాత బస్సు పట్టుకుని స్వగ్రామం చేరుకున్నారు. ఆ యిద్దరు మిత్రులు ఆ రాత్రికి రాత్రే.

కొన్నాళ్ళు గడిచాక రామానికి ట్రెయినింగుకు రమ్మని తాఖీదు వస్తే, మొసోరీ వెళ్ళిపోయాడు. సుబ్బారావు మాత్రం ఆ వూళ్ళోగల అప్పర్ ప్రైమరీ స్కూల్లో టీచరుగా వుంటూ దినాలు గడుపుతున్నాడు. వెన్నెలకు చన్నీళ్ళు తోడుగా, వున్న కొద్ది పాటి పొలాన్ని సాగుచేసుకుంటూ, స్కూల్లో పిల్లలకు కాస్త చదువు అబ్బేలా కృషి చేస్తూ వుపాధ్యాయ వృత్తిలో కాలాన్ని వెళ్ళబుచ్చుతున్నాడు.

మొదట్లో సుబ్బారావు, రామం మధ్య వుత్తరాలు జోరుగా నడవసాగాయి ఆ వుత్తరాల్లో రామం మిత్రులు యెవరెవరు యేం చేస్తున్నదీ విపులంగా తెలియజేయమని కుతూహలంగా వ్రాసేవాడు. దాంతోపాటు తనంటే మోజుపడే నాయుళ్ళమ్మాయి గురించి కూడా వాకబు చేసేవాడు.

సుబ్బారావు మాత్రం మిగతా విషయాలతోబాటు, ఆ వూరి పంచాయితీ ప్రెసిడెంటు, మెజారిటీ సభ్యులను గుప్పిట్లో పెట్టుకుని, మంచినీటి కోనేటిలో నాచు తీయడానికని, రస్తాల్లో డొంకలు కొట్టించడానికని పంచాయితీ సొమ్ము యెలా కాజేస్తున్నదీ జరిగింది జరిగినట్టు తెలయజేసేవాడు. అంతే కాకుండా సమితి ప్రెసిడెంటు యెన్నికల్లో ఆవూరి ప్రెసిడెంటు, పోటీచేస్తున్న అభ్యర్థి సొమ్ముతో పట్టణాల్లో పెద్ద లాడ్జింగుల్లో వుంటూ, తిరుపతి పోయి గుండు కొట్టించుకొచ్చి వోటు వేసిన సంగతి కూడా వ్రాసేడు.

కరణంగారిస్తున్న కొత్త మర్యాదల గురించి, నాయుళ్ళమ్మాయి పెళ్ళి సంబంధాల గురించి, కొత్తగా వచ్చిన మేష్టర్ల గురించి కూడా అప్పుడప్పుడు వుత్తరాల్లో వ్రాస్తుండేవాడు.

రామం తన వుత్తరాల్లో, 'మొసోరీ' 'డెహ్రాడూన్' పరిసరాల్లోగల యెత్తైన ప్రదేశాల గురించి లోతైన లోయలగురించి పచ్చని పరిసరాల గురించి, విచ్చలవిడిగా వీచే చలిగాలి గురించి, గంభీరంగా పారే

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. పైల్సు (మొలలు) (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి

డా॥ దేవర, షాక్ 551, మార్వాడీ గుడి వద్ద, తెనాలి.

బ్రాంచి - 26, నార్త్ బోగ్ రోడ్, మద్రాసు-17.

దేహపుష్టికి ఆరోగ్యానికి

పండిత డి. గోపాలాచార్యులవారి

జీవామృతం

1898 నుండి ప్రసిద్ధి గాంచినది

ఆయుర్వేదాశ్రమం

(ప్రైవేట్) లిమిటెడ్

మదరాసు 17

స్టీల్ హౌస్ ఫోన్ : 74893

ఏలూరురోడ్ (కాంగ్రెస్ ఆఫీసురోడ్ కార్నర్,

విజయవాడ - 2.

అధునాతనమైన స్టెయిన్‌లెస్ స్టీల్, బ్రాస్ & కాపర్ మొదలగు మెటల్స్‌లో, సకల రకముల పాత్ర సామాన్లు, ప్రెషర్ కుక్కర్లు, బాయిలర్లు, ప్రజెంటేషన్ ఆర్టికల్స్ లభించును. హోల్‌సేల్ నాయుడు సద్దతులు కూడా గలవు. (విజయవాడ నివాసులకు మాత్రమే).

SUVARNA

మంచి పుస్తకాలు

శుభం!! 1 గారు ఇంగ్లీషులోనే మాట్లాడండి.

2 పీసరు (మర్యాగ, మన్నన)

కోర్సు నెం. 1, కోర్సు నెం. 2, అంబడిపూడి.

ఇంగ్లీషు 'అక్షరం ముక్క రాకపోయినా పై గ్రంథాలు చదివితే ఇంగ్లీషులో మాట్లాడేస్తారు. ఎవరైనా మాట్లాడిన దానికి అర్థం అవుతుంది 6 రూపాయలు పంపితే పోస్టులో పంపిస్తాము. వి. పి. పద్ధతిలేదు.

బాలబాలప్రచురణలు, విజయవాడ-3.

# ఎవరు ధన్యజీవి

గంగానది గురించి తెలియజేస్తూ, నాటితో బాటు, తన తర్పీదు, కట్టుబాట్లు వగైరాల గురించి కూడా వ్రాస్తుండేవాడు.

వేసంగి శలవుల తరువాత సుబ్బారావును యింకో వూరు హఠాత్తుగా బదిలీ చేసేసారు.

విందుకు బదిలీ చేసేసారన్నది ఆరాతీస్తే, పంచాయితీ ప్రెసిడెంటు, సమితి ప్రెసిడెంటును పట్టుకొని పట్టుపట్టి చేయించినట్టు తెలియవచ్చింది. అయితే సుబ్బారావు మాత్రం నిరుత్సాహ పడలేదు కాని వ్యవసాయాన్ని వదులుకోలేక వుద్యోగానికి శలవు పెట్టక తప్పింది కాదు.

గ్రామ మున్సబు సర్వంతో చేతులు కలిపి, ఆ జిల్లాలోగల పలుకుబడిగల యెమ్మెల్యేను పట్టుకున్నాడు. స్వంత ఖర్చులతో ఓసారి హైదరాబాదు తీసుకు వెళ్ళాడు.

మొత్తంమీద జిల్లాపరిషత్ చైర్మన్‌కు పలుకుబడిచేసి, ఆ వూళ్ళోనే వేయించుకోడానికి ఆరునెలలు పట్టింది సుబ్బారావుకు.

ఆ సమయంలోనే సుబ్బారావు తల్లికి బాగా సుస్తీ చేసింది. ముసలితనం మందు యెన్నిమందులిచ్చినా పని చేయలేదు.

పంచాయితీ ప్రెసిడెంటు పట్టుపట్టి అబ్బాయిని ఆ వూరు నుండి బదిలీ చేయించాడన్న సంగతి తెలిసి ఆ తల్లి మరీ కృంగిపోయింది విలుగ నోట్లోపడ్డ బొద్దింకిలా సుబ్బారావును వూహించుకుంటూ, మనోధైర్యాలు పూర్తిగా కోల్పోయి మంచం పట్టింది.

సుబ్బారావు శలవుపెట్టి, బదిలీ ప్రయత్నాలు చేస్తూ వుండగానే యీ లోకాన్ని వీడి వెళ్ళిపోయింది. పదిమందినీ పట్టుకుని తల్లి కర్మకాండను తీర్పాడనిపించుకున్నాడు సుబ్బారావు

తల్లి చనిపోయిన తరువాత, తమ్ముళ్ళను చదివించి పెద్దవాళ్ళను చేసే బాధ్యత, చెల్లెలికి మంచి సంబంధం చూసి పెళ్ళిచేసే బాధ్యత సుబ్బారావు మీద పడింది.

అయితే సుబ్బారావుకు మాత్రం తన గ్రామానికి వీలైనంత సేవ చేయాలనే వుబలాటం మాత్రం కాస్తంతైనా తగ్గలేదు. ఇంకా గాఢంగా పెరగసాగింది.

విద్యా విధానాల్లో యెన్ని మార్పులు వచ్చినా తన ధర్మాన్ని తాను వీడకుండా ప్రతి పిల్లవానిమీద ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పాఠాలు చెప్పేవాడు పిల్లవాళ్ళు హైస్కూలుకు పోతుంటే పట్టరాని సంతోషాన్ని పొందేవాడు. పట్నంపోయి పై చదువులు చదువుతున్న పిల్లలను చూసి మురిసిపోయేవాడు—ముచ్చట పడేవాడు.

పిల్లల బాగోగుల గురించి తల్లిదండ్రులతో ముచ్చటించేవాడు. శక్తి చాలక యెవరైనా యేడవ తరగతి ప్యాసయ్యాక చదువు మాన్పించదలిస్తే, వాళ్ళకు నచ్చచెప్పి పట్నం పంపించేవాడు

ఆ దృష్టితోనే గ్రామస్థులందరినీ కలుసుకుని, సంతకాలను పోగుచేసి, ఆ వూళ్ళోనే హైస్కూలు పెట్టించాలని విరాళాలు విరివిగా సంపాదించాడు. పరిచయమైన యెమ్మెల్యేను పట్టుకొని జిల్లా కేంద్రానికి తీసుకువెళ్ళి తీవ్రంగా ప్రయత్నించసాగాడు.

ప్రెసిడెంటు గ్రూపువాళ్ళు మాత్రం హైస్కూలును నిర్మించడానికి అనుమతి యివ్వరని గ్రామస్థుల్లో నిరుత్సాహాన్ని కల్గించారు.

అయితే సుబ్బారావులో మాత్రం వుత్సాహం సడలలేదు శాసనసభ్యుని ఆధ్వర్యంలో గ్రామ పెద్దలను తోడ్కొని జిల్లా కేంద్రానికి పోయి అధికారులకు నచ్చచెప్పాడు. పరిషత్ చైర్మన్‌తో కలిసి మాట్లాడారు.

గ్రామస్థుల వుత్సాహంవల్ల నైతేనేమి, శాసనసభ్యుని పలుకుబడివల్ల నైతేనేమి, మరుసటి సంవత్సరమే యెనిమిదవ తరగతి పెట్టుకోడానికి అనుమతించారు జిల్లా విద్యాశాఖాధికారి వచ్చి, కట్టించిన పూరిపాకల్లో హైస్కూలు ప్రారంభోత్సవం చేసాడు.

దాంతో ఆ గ్రామస్థులకేకాక, చుట్టుప్రక్కల గ్రామాలకుకూడా ఆ హైస్కూలు మీద నమ్మకం కుదిరింది. సుబ్బారావంటే గౌరవం స్థిరపడింది.


మరుసటి సంవత్సరానికల్లా చిన్నపాటి భవనాలతో హైస్కూలు ఆవిర్భవించింది. చదువుకునేందుకు పిల్లలకు ఆస్కారం కలిగింది.

చెల్లెలి సంబంధం కుదిరింది తడవుగా సుబ్బారావు గ్రామస్థుల సహాయంతో

# ఏది ఉత్తమ ధర్మం!

మనం ఆచరించవలసిన ధర్మాలు ఎన్నో ఉన్నాయి. అన్నీ సరిసమానంగానే కనబడతాయి. దేని అవసరం వచ్చినప్పుడు అదే ఉత్తమధర్మంగా కనబడుతుంది. అన్ని ధర్మాలూ అందరికీ ఆచరించడం సాధ్యం కాదు. కొందరికి కొన్ని మాత్రమే ఆచరణ యోగ్యంగా ఉంటాయి. ఈ విషయాన్ని ఆలోచించే ప్రాచీనులు, అందరూ తప్పకుండా అనుష్ఠించవలసినవాటిని చాలా తక్కువగానే నిర్ణయించారు. అవి నాలుగు— దానము, ప్రియము, సత్యము, అహింస అనునవి.

మానవుడై పుట్టినందుకు — తనకు దక్కువ లేకపోయినా ఉన్నదానిలోనే కొంత ఇతరులకు ఇవ్వడం ధర్మం. తనకు ఇతరులు ఇవ్వకపోయినాసరే, తాను మాత్రం ఇతరుల కిచ్చుటలో వెనుతియ్య కూడదు. అట్లే పైవారు తనకు ప్రియం చెయ్యకపోయినా, అప్రియమైన పనిచేసినాసరే, తాను మాత్రం ఇతరులకు ప్రియం చెయ్యాలి. సత్యం విషయంకూడా అంతే. ఇతరులు తమకు కలిగే చిక్కులు, కష్టాలు తప్పించుకొనుటకు అసత్యం పలికినా, అట్టివారిని చూచి అలాగే చెయ్యవచ్చునని అనుకోకూడదు. ఎట్టి పరిస్థితులలోనూ అబద్ధం ఆడకూడదు. తనకు ఇతరులు హింస కలిగించినా, తాను ఎవ్వరికీ హింస తలపెట్టకూడదు. ఈ నాలుగూ అందరూ ఆచరించవలసినధర్మాలు.




అయితే — ఈ నాలుగింటిలో కూడా ఏది అత్యుత్తమైన ధర్మం అని ప్రశ్నవచ్చినప్పుడు. కొంత ఆలోచించవలసి ఉన్నది. ఈ నాలుగూ సమప్రాధాన్యం గలవనేతో ఏనా అహింసయే అత్యుత్తమ ధర్మమని ధర్మరాజు వంటి ధర్మవేత్తయే నిర్ణయించాడు.

భీముణ్ణి అజగరరూపంలో ఉన్న నహుషుడు పట్టుకొన్నప్పుడు అతణ్ణి విడిపించడానికి ధర్మరాజు వచ్చాడు. నాసడిగిన ప్రశ్నకు తగిన సమాధానంచెప్తే భీముణ్ణి విడిచిపెడతానని నహుషుడు అని, ఈ ప్రశ్నవేశాడు — ఈ నాలుగు ధర్మాలలోనూ ఏది ప్రధానమని. అప్పుడు "అహింసయే గొప్ప" దని ధర్మరాజు వివరించి, తన తమ్ముణ్ణి విడిపించాడు. అహింస ఎంత ముఖ్యమైనదంటే—

ప్రాణులు —, దేవతలు, మానవులు, తిర్యక్కులుఅని మూడు విధాలు.. మానవుడు దాన, ప్రియ, సత్యాలను మూడింటినీ పాటిస్తూ అహింసను పాటించక ఇతరులను హింసిస్తే అతనికి తిర్యక్త్వమే తర్వాత సంభవిస్తుంది. ఉత్తమజన్మ రాదు. ఇక — అహింసాధర్మాన్ని పాటించినప్పుడు, దాన, ప్రియ, సత్య ధర్మాలను పాటించకపోయినా సరే — ఆ అహింసాపరునికి జన్మాంతరంలో దేవత్వం సిద్ధిస్తుంది. అంటే — అతనికి ఉత్తమగతి కలుగుతుందన్నమాట.

ధర్మాలన్నింటిలోనూ అహింసను మించిన ధర్మం వేరొకటిలేదని తెలుసుకోవాలి.

---

చెల్లెలు పెళ్ళి యేలోటు లేకుండా జరిపించగల్గాడు.

కాకితో కబురంపితే గ్రామస్తులు యేళ్ళ తోలుకొచ్చి దమ్ము చేస్తారు నాటు నాటుతారు. కోతలు కోసి కుప్పలు పెడతారు. ధాన్యం నూర్చి గదెలో పోస్తారు. సుబ్బారావు మాటంటే వాళ్ళకంత గురి.

ఒకనాడు పేపరు తిరగవేస్తుండగా రామాన్ని ఆ పక్క జిల్లాలో కలక్టరుగా వేసినట్లు సుబ్బారావు కంటబడింది. సుబ్బారావులో కొత్త వుత్సాహం పురకలు వేయసాగింది. చిన్ననాటి స్నేహితుడు పక్క జిల్లాకు కలక్టరుగా వస్తున్నందులకు పట్టరాని సంతోషాన్ని పొందాడు. సాధ్యమైనంత త్వరలో రామాన్ని కలుసుకుని మనసుదీరా మాట్లాడుకోవాలని నిర్ణయించుకున్నాడు. చిన్ననాటి సంగతులన్నీ నెమరు వేసుకొని చిద్విలాసంగా గడపాలనుకున్నాడు.

ఓ రోజున వీలు చూసుకుని సుబ్బారావు పక్కజిల్లా పట్ణానికి చేరుకున్నాడు. ఆఫీసులో రామాన్ని కలుసుకున్నాడు. రామం క్షణం తీరిక లేకుండా పని చేయడం గమనించాడు.

ఏదోవూరు హరిజనులు కలక్టరును స్వయంగా కలుసుకుని పిటీషనిచ్చారు. వాళ్ళు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు యిప్పించవలసిందిగా కోరారు.

ఆ తాలూకా తహశ్శీలుదారుతో మాట్లాడి తగు యేర్పాట్లు చేస్తానన్నాడు రామం.

ఇంకోవూరి కూలి నాలి జనం ఆ గ్రామ కార్యకర్త నాయకత్వంలో వచ్చి, ప్రభుత్వమిచ్చిన పట్టా భూములను, మోతుబరి రైతులు తమకు కాకుండా చేస్తున్నారని విన్నవించుకున్నారు స్వయంగా. కలక్టరుగారు వచ్చి, పరిస్థితులను పరిశీలించి, న్యాయాన్ని ప్రసాదించమన్నారు. వీలు చూసుకుని తప్పకుండా తనిఖీచేస్తానంటూ వాళ్ళకు హామీ యిచ్చాడు రామం.

అప్పటికే కొన్ని అర్జంటు ఫైల్స్ తెచ్చి సంతకాలకు పెట్టాడు హుజూర్ హెడ్ క్లర్కు. వాటిని ఒకవంక చూస్తూనే, సుబ్బారావుకు కాఫీ వగైరాలు యేర్పాటు చేయడం జరిగింది.

ఫైళ్లను చూడ్డం జరిగాక సుబ్బారావును వెంట వేసుకుని బంగళా చేరుకున్నాడు రామం. వాళ్ళ శ్రీమతిని పరిచయం చేసాడు. ఆమెకూడా సుబ్బారావును ఆత్మీయంగా చూడసాగింది

భోజనాలు ముగిసాక యేకాంతంగా చిన్ననాటి ముచ్చట్లు చెప్పుకొని ఆనందిద్దామనుకున్న సుబ్బారావుకు ఆ అవకాశమే చిక్కలేదు. ఇంతకు ముందులా విచ్చల విడిగా మాట్లాడలేకపోతున్నాడు. ఎప్పుడూ రామం తీరిక లేకుండా వుంటున్నాడు.

ఇంతలో యేదో గ్రామం అగ్నికి ఆహుతైపోతున్నట్లు రామానికి ఫోనులో చెప్పారు. దాంతో హుటాహుటిని జీపు వేసుకుని వెళ్ళిపోయాడు. తాను వచ్చేవరకు తన బంగళా

**Statement about ownership and other particulars about newspaper**

**ANDHRA SACHITRA VARA PATRIKA**

**FORM IV (See Rule 8)**

1. Place of Publication VIJAYAWADA
2. Periodicity of its Publication WEEKLY
3. Printer's Name Sri S Nageswara Rao
   Whether citizen of India Yes
   Address 16, Luz Avenue, Mylapore, Madras 600 004
4. Publisher's Name Sri S Nageswara Rao
   Whether citizen of India Yes
   Address 16 Luz Avenue Mylapore, Madras 600 004
5. Editor's Name Sri S Radhakrishna
   Whether citizen of India Yes
   Address 8-2 322 Banjara Hills Hyderabad 500 034
6. Names and addresses of individuals who own the newspaper and partners or share-holders holding more than one percent of the total capital
   1. Name S. Kamakshmma
      Address 16 Luz Avenue Mylapore Madras-600 004
   2. Name S Radhakrishna
      Address 8-2-322 Banjara Hills Hyderabad-500034
   3. Name S Nageswara Rao
      Address 16 Luz Avenue Mylapore, Madras 600 004
   4. Name S. Rajeswari
      Address 8-2-322 Banjara Hills, Hyderabad, 500034
   5. Name S Seshamma
      Address 16, Luz Avenue Mylapore Madras 600 004
   6. Name S Sreeramamurty, Trustee, Kasinadhuni Nageswara Rao Sivalenka Sambhu prasad Dharma Nidhi
      Address 14/15 Luz Church Road Madras 600 004
   7. Name Dr P. S N Murthi
      Address P O. Yellamanchili Vizag District.
   8. Name S. Ramayamma
      Address 16 Luz Avenue Mylapore Madras, 600 004
   9. Name P. Satyanarayana
      Address C/o Allied Sales, 183/184 Rashtrapathi Road Secunderabad
   10. Name D Subba Rao
      Address 16, Luz Avenue Mylapore, Madras-6000 004

I, S. Nageswara Rao hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief

**S. NAGESWARA RAO**
Signature of Publisher.

1—3—1979

# ఎవరు ధన్యజీవి

గానే వుండవలసిందిగా సుబ్బారావు చెప్పి వెళ్ళి పోయాడు.

అనుకున్నట్టుగానే మరునాటికల్లా రామం క్యాంపునుండి వచ్చేసాడు. కాని యెప్పుడూ ఏదో పని తొందర్లో వుంటున్నాడు

ఒకపక్క రైస్ మిల్ యజమానుల కోర్కెలు... బస్సువాళ్ళ, స్టూడెంట్ల మధ్య అల్లరులు... ఇంకోపక్క అధిక ధరలను అదుపులో పెట్టవలసిందిగా రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో సామాన్యుల సమ్మెలు... కార్మిక తగాదాల్లో లేబర్ కమీషన్‌తో సంతకాలు... ఆఫీసు వ్యవహారాలతో పూర్తిగా సతమతమైపోతున్నాడు రామం.

రెండు రోజులున్నా సుబ్బారావుకు రామంతో తీరిగ్గా మాట్లాడే సమయం చిక్కలేదు కాని రామం చేస్తున్న ప్రజాసేవకు యెంతగానో మనస్సులో సంతోషించాడు పేద ప్రజలకు భూముల పట్టాలు ఇవ్వడంలోనేమి, కార్మిక సమస్యలను తీర్చడంలోనేమి రామం చేస్తున్న నిర్విరామ సేవకు నిశ్చేష్టుడై పోయాడు. రామాన్ని ధన్యజీవిగా తలపోసాడు. కర్మయోగిగా [illegible]గలాడు. సంతృప్తి చెందిన మనస్సుతో మూడో రోజున రామంతో చెప్పి ప్రయాణానికి చేరుకున్నాడు సుబ్బారావు

కొన్నాళ్ళ తరువాత చీకటి పడ్డాక [illegible]గా సుబ్బారావు యింటిముందొక కారొకటివచ్చి ఆగింది దానిలో నుంచి రామం అమాంతంగా వచ్చి సుబ్బారావును కౌగలించేసుకున్నాడు.

ఆ రాత్రి అక్కడనే భోంచేసి, వున్నవీ, లేనివీ, అన్ని విషయాలు ఆ యిద్దరు మిత్రులు విచ్చలవిడిగా మాట్లాడుకున్నారు. ఆరోజు వరకు జరిగిన సంఘటనలను యేకరుబెట్టుకున్నారు.

క్షణంతీరికలేక, యెవరికీయేమీ చేయలేని తన జీవితాన్ని తలుచుకుంటూ నిట్టూర్పు విడిచాడు రామం. చివరకు చిన్ననాటి స్నేహితుడువచ్చినా తీరికగా మాట్లాడలేని తన జీవితం గురించి విరక్తి వెళ్ళబుచ్చాడు రామం.

పిసరైన మానవసేవ మా సుబ్బారావుదే

డా. పి వి. కె. రావ్, B.A. సెక్స్ స్పెషలిస్ట్




వైద్య విద్వాన్ — వైద్యవాచస్పతి
హస్త ప్రయోగం, నరముల బల
హీనత, అంగము చిన్నదగుట,
శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము
... రోగములకు, మానసిక
దౌర్బల్యములకు శాస్త్రీయ చికిత్స,
పోస్టు ద్వారాకూడా నిక్కచ్చిగా యిం
రావూస్ క్లినిక్,
బి.బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700.

**నెలకు రు. 1000 సంపాదించండి**
300 కుటీర పరిశ్రమల గైడు రు. 15
ఫొటోగ్రఫీ రు.6, రేడియో గైడు రు. 10,
వివాహిత జీవితము 100 బొమ్మలతో
రు. 7, మెడికల్ సెక్సు గైడు రు. 10,
టైలరింగ్ & కట్టింగ్ రు. 7
డ్రాయింగ్, & పెయింటింగ్సు గైడు రు.8,
350 ఎంబ్రాయిడరీ డిజైన్సు రు. 8,
ప్రతి ఒక్కటి పోస్టేజి రు. 1—50.
**ILFA BOOK DEPOT**
**ALIGARH-25**

**IAS ETC EXAM 1978 RESULTS**
**THE HYDERABAD STUDY CIRCLE**
3-6-188/1, Hyderguda, Hyderabad-29

The following Eighteen (18) candidates of the Hyderabad study circle have passed the IAS etc., written examination of 1978.

4766 6061 6064 6095 7101 10444 10687 10691
11112 11265 11267 12412 12821 12830
17542 20321 23165 and 24560



చాకలి రావడంలేదా ?
**వాషింగ్ మెషిన్ కొనండి**
బట్టలు ఎక్కువ కాలం మన్నుతాయి
కరెంటు ఖర్చు నెలకు రు. **1-50** మాత్రమే
సంప్రదించండి :
**సోనోవిజన్,**
**ఏలూరు రోడ్డు, విజయవాడ-2.**

**అప్పు లభించును**
రు. 20,000 లు అంతకు మించి, సరళమైన వడ్డీ మరియు సులభ వాయిదాలపై భవనములు, భూములు, షాపులు, పారిశ్రామిక యూనిట్స్, మిల్లులు, థియేటర్లు, ప్రయివేటు లిమిటెడ్, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు, ఓవర్‌సీస్ బ్యాంకుల హామీలపై లభించును. వ్రాయండి లేదా నేరుగా సంప్రదించండి.

**SUPREME CORPORATION (Bankers)**
**F. 15, 'EVEREST' 7th Floor, Near Famous Cine Laboratory,**
**Tardeo Road, BOMBAY 400034, Phone : 385126.**

## పేజీలు

—కొలకలూరి

విలాసం
గోటికి టోరికేరోజుల్లో
రాసిన పేజీలన్నీ
ఖరాబయ్యాయి.
విలాసం
మెరిసిపోని దినాల్లో
రాసిన ఫలాలన్నీ
అక్షరాలయ్యాయి.
విలాపం
పెరిగిన ఈ క్షణాల్లో
రాసిన కాగితాలన్నీ
మంచులా
మమతలా
మానవత్వంలా
మాధుర్య సౌందర్యాల
చిందించాయి.

## ఎవరు ధన్యజీవి

నంటూ ఆనందబాష్పాలు రాల్చాడు. చిన్న పాటిదైనా సుబ్బారావు చేస్తున్న నిష్కామ కర్మకు యెంతగానో కొనియాడాడు.

స్నేహితుని వాసు, చివరకు శ్రీమతితో నైనా సరిగ్గా మాట్లాడని పెళ్ళిని తన జీవితాన్ని బయటపెట్టి కన్నీళ్ళ పర్యంత మయ్యాడు. మనస్సులో ఉన్న వేదనంతా వెళ్ళగక్కుకుని నర్తించిన విలాకోళంలా స్పష్టంగా కనబడ్డాడు రామం.

తొలికోడి కూయంగానే, సంభాషణకు స్వస్తిచెప్పి రామం కారు స్టీరింగు ముందు కూర్చున్నాడు. సుబ్బారావు వైపు సంతృప్తిగా చూస్తూ ...

"పల్లెటూళ్ళో కాలం గడుపుతున్నా, పది మందికైనా సేవ చేయగలుగుతున్న సుబ్బారావు జీవితమే జీవిత" మంటూ ఆనంద బాష్పాలు ఆపుకోకుండా పొంగిపోతూ కారు స్టార్టు చేసుకుని తన డ్యూటీకి తాను వెళ్ళిపోయాడు రామం.

రామం చెప్పిన మాటల్లోని యదార్థాన్ని గ్రహించలేక... "ఇంతకీ యెవరు ధన్యజీవి..." అని తనలో తానే దీర్ఘంగా ఆలోచించుకుంటూ చైతన్య రహితంగా యింట్లోకి వెళ్ళిపోయాడు సుబ్బారావు.